## దీపావళి సంబురాల్లో పాల్గొన్న స్పీకర్



**బాన్సువాడలో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి సంబురాల్లో పాల్గొన్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి**

బాన్సువాడ, నవంబర్ 13 : బాన్సువాడలోని స్పీకర్ స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి సభాపతి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగ ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి బాణసంచా కాల్చారు. ఆయన వెంట సతీమణి పుష్పమ్మ, కుమారులు డాక్టర్ పోచారం రవీందర్‌రెడి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, కోడలు సోనిరెడ్డి, మనువళ్లు రిషాంక్‌రెడ్డి, రిషిక్‌రెడ్డిలు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**నాయకులతో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పోచారం సోదరులు**

చందూర్, నవంబర్ 13 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, పోచారం రవీందర్‌రెడ్డి నాయకులతో కలిసి పార్టీ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోచారం శ్రీనివాసరెడ్డి చేసిన అభివృద్ధి పనులు గ్రామాల్లో ప్రజలకు కండ్లకు కట్టినట్లు కనబడుతున్నాయని అన్నారు. పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్యాంరా వు, బీఆర్ఎస్ మండల, గ్రామ అధ్యక్షులు అంబర్‌సింగ్, ప్యారం అశోక్, సర్పంచులు సాయారెడ్డి, సత్యనారాయణ, దాసరి గంగారాం, దేవీసింగ్, రవి, సంజీవ్, ఎంపీపీ భర్త రాంరెడ్డి, నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలి

బాన్సువాడ, నవంబర్ 13 : బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మైనార్టీ ఫంక్షన్ హాల్ అధ్యక్షుడు వాహబ్, సీనియర్ నాయకులు మహ్మద్ ఎజాస్, మీరా సేట్ కోరారు. ఆదివారం బాన్సువాడలో విలేకరులతో మాట్లాడారు. పోచారం అనుభవం ఉన్న నాయకుడని అన్నారు. ఎల్లారెడ్డిలో బీజేపీ తరపున నిలిచిన వ్యక్తి, ప్రస్తుతం బాన్సువాడలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు వచ్చాడని, నమ్మితే మైనార్టీలు మోసపోతామని అన్నారు. సమావేశంలో ఖమ్రొద్దీన్, ఖయ్యూం, అలీమొద్దీన్‌బాబా, హైమద్, అమర్ చాహుస్ ఉన్నారు.

## తండ్రిని హత్య చేసిన తనయుడు

రుద్రూర్, నవంబర్ 13 : మండల కేంద్రానికి చెదిన నక్క చిన్న పోశెట్టి అలియాస్ తొంట హన్మాండ్లు(56)ను కన్న కొడుకే హత్య చేశాడు. సీఐ జయేశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రచారం.. మండలంలోని చిక్కడ్‌పల్లి గ్రామానికి చెందిన పోశెట్టి కొన్నేండ్లుగా రుద్రూర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. కొంత కాలంగా ఆయనకు, కొడుకు నక్క సాయిలు అలియాస్ ఛత్రపతి మధ్య ఆస్తి తగాదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం రాత్రి మద్యం తాగి ఇంటికి వెళ్లిన సాయిలు.. పథకం ప్రకారం తండ్రి మెడకు శాలువా బిగించి హత్య చేశాడు. అనంతరం గదికి తాళం వేసి బయటికి వెళ్లిపోయాడు. సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తండ్రిని తానే హత్య చేసినట్లు ఒప్పుకొని సాయిలు లొంగిపోయాడు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి నిందితుడిని అరెస్టు చేశారు.

# మేమంతా స్పీకర్ పోచారం వెంటే..



**స్పీకర్‌కు తీర్మాన పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ సభ్యులు**



**పోచారంతో హంగర్గ బీజేపీ నాయకులు**



**బీఆర్ఎస్‌లో చేరిన దేశాయిపేట్‌కు చెందిన బీజేపీ నాయకులు**

బాన్సువాడ, నవంబర్ 13 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామంటూ తీర్మానాలు వెల్లువెత్తుతున్నాయి. పోచారాన్ని కోటగిరి, పోతంగల్ మండలాల్లోని ఎమ్మార్పీఎస్ సభ్యులు, బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలోని ఎల్లమ్మ కాలనీకి చెందిన అంబేద్కర్ సంఘం సభ్యులు, కోటగిరి మండలం ఎత్తొండ గ్రామానికి చెందిన మాల కులస్తులు, ఆయా సంఘాల సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల సభ్యులు స్పీకర్ పోచారానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.
మేమంతా పోచారం వెంటే ఉంటామని, ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఓట్లు వేస్తామని తీర్మాన పత్రాలను పోచారానికి అందజేశారు. మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ స్పీకర్ ధన్యవాదాలు తెలిపారు.

**బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు**

బాన్సువాడలో పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామానికి చెందిన 20 మంది బీజేపీ నాయకులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సంతోష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. బాన్సువాడలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన హంగర్గ గ్రామ బీజేపీ నాయకులకు గులాబీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీజేపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో హంగర్గ నాయకులు సంతోష్, జీవన్, లాలాబోయి, బాబురావు, వీరేశం, సురేశ్, రాజుకుమార్‌తోపాటు అనుచరులు ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నీరడి గంగాధర్, సీనియర్ నాయకులు వల్లెపల్లి శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు. బాన్సువాడ మండలం దేశాయిపేట్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, గ్రామ వార్డు సభ్యుడు విఠల్ పటేల్, డీజే రాజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పోచారం శ్రీనివాసరెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## యువ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

బాన్సువాడ రూరల్, నవంబర్ 13 : మండలంలోని సోమేశ్వర్ గ్రామ సమీపంలో బుధవారం బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్ కోరారు. సోమవారం ఆయన యువజన విభాగం సభ్యులతో కలిసి మండలంలోని బోర్లం క్యాంపు, బోర్లం, ఇబ్రహీంపేట్, కోనాపూర్, హన్మాజీపేట్, సంగోజీపేట్ గ్రామాల్లో పర్యటించి సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులతో చర్చించారు. బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారానికి మద్దగా ఏర్పాటు చేస్తున్న యువ ఆత్మీయ సమ్మేళనంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మేహరాజ్, ప్రవీణ్‌కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

## నేడు వర్నిలో పోచారం ప్రచారం

వర్ని, నవంబరు 13 : బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి మంగళవారం వర్ని మండలంలో ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లాలి గిరి తెలిపారు. మండలంలోని పులి క్యాంప్, జలాల్‌పూర్, కూనిపూర్, వెంకటేశ్వర క్యాంప్, రాజ్‌పేట్, శంకోర, జాకోరా, అంతాపూర్, పొట్టి గుట్ట తండాల్లో ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వర్గీకరణ కమిటీని రద్దు చేయాలి

బాన్సువాడ టౌన్, నవంబర్ 13 : హైదరాబాద్‌లో ఈ నెల 11వ తేదీన నిర్వహించిన దండోరా ఆత్మీయ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రధాని మోదీ.. ఎస్సీ వర్గీకరణపై వేసిన కమిటీని వెంటనే రద్దు చేయాలని బాన్సువాద దళిత సంఘాల నాయకులు అన్నారు. మోదీ, ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ ఎస్సీ వర్గీకరణపై మాట్లాడిన మాటలను ఖండిస్తూ సోమవారం బాన్సువాడ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సమావేశం నిర్వహించి ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల శత్రువైన బీజేపీ ప్రభుత్వం పార్టీ స్వలాభం కోసం ఎస్సీలను విడదీసి లబ్ధిపొందాలని చూస్తున్నదని, వర్గీకరణ పేరుతో దళితుల మధ్యన చిచ్చు పెట్టడం సరికాదన్నారు. దళిత సంఘం నాయకులు మైశయ్య, బ్రహ్మానందం, పండరీనాథ్, గంగారాం, మన్నె చిన్న సాయిలు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకూ బీఆర్ఎస్

**జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు**



**బైక్ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి**

కోటగిరి/బాన్సువాడ/వర్ని/చందూర్, నవంబర్ 13 : అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా యాద్గార్‌పూర్, కోటగిరితో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదేండ్లలో చేసిన అభివృద్ధిని పోతంగల్‌లో ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. బీర్కూర్ మండలం బరంగెడ్గి, భైరాపూర్, సంబాపూర్, బీర్కూర్, చించోల్లి, కిష్టాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పోచారానికి మద్దతుగా వర్నిలో మోటర్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించనుండగా మద్దతుగా జాకోరా, జలాల్‌పూర్ తదితర గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో రైతు సమితి వర్ని మండల అధ్యక్షుడు సింగంపల్లి గంగారాం, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు సీహెచ్ గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు రమేశ్ గౌడ్, తడ్గూర్ దత్తు, శ్రీను పాల్గొన్నారు.





**బీర్కూర్ మండలం బరంగెడ్గి గ్రామం, యాద్గార్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు**



**వర్నిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు**